# నవతరం

నేటితరం కోసం...

తెలంగాణ స్టేట్

శనివారం | 24-01-2026 | పేజీలు : 4


## ఆడబిడ్డలందరికీ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు



హైదరాబాద్, నవతరం: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బాలికల సాధికారతే ప్రగతిశీలమైన, సమగ్ర తెలంగాణ నిర్మాణానికి, దేశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. ప్రతి బాలికకు నాణ్యమైన విద్య, భద్రత, ఆరోగ్యం, సమాన అవకాశాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి బాలిక ఆత్మవిశ్వాసంతో నాయకత్వం వహించే అవకాశాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్--2047కు అనుగుణంగా,
ప్రతి బాలిక తన సంపూర్ణ సామర్థ్యాన్ని సాకారం చేసుకొని రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో అర్థవంతమైన పాత్ర పోషించే భవిష్యత్తు దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## స్టార్ట్ ఎర్లీ – గో స్లోలీ– రీచ్ సేఫ్లీ

### సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్.

### ఇంటికి క్షేమంగా చేరడమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం



హైదరాబాద్, నవతరం:
మానవ ప్రాణం అమూల్యమైనదని, ప్రతీఒక్కరూ తమ ప్రాణాలతో పాటు తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అన్నారు.

'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బసంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి రంగధాముని / ఐడీఎల్ చెరువు వద్ద సైబరాబాద్ సీపీ సిబ్బందితో కలిసి హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులను సీపీ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. "స్టార్ట్ ఎర్లీ -- గో స్లోలీ -- రీచ్ సేఫ్లీ" అనే నినాదాన్ని అందరూ ఆచరించాలన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఈ ప్రమాదాలు తగ్గించడమే "అరైవ్ అలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా

## కేటీఆర్ ను కేసులతో ఆపలేరు

2లో






- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రవీందర్ యాదవ్ ఆందోళన
- సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా నినాదాలు
- సిట్ పేరుతో కేటీఆర్ ను ఇబ్బంది పెట్టేలా సీఎం రేవంత్ కుట్రలు
- రవీందర్ యాదవ్ తో పాటు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసిన పోలీస్ లు
- రేవంత్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారు
- కాంగ్రెస్ కుంభకోణాలపై అలుపెరగని పోరాటం చేస్తాం
- మా నాయకుడు కేటీఆర్ పై అక్రమ కేసులను ఎదురుకుంటాం
- కేటీఆర్ ను చూసి సీఎం రేవంత్ బయపడుతున్నాడు
- రేవంత్ కుట్రలు తెలంగాణలో సాగనివ్వం
- శేరిలింగంపల్లి యువ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం

## అండగా నిలిచిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్, నవతరం: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు, ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీశ్ కుటుంబానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అండగా నిలిచారు. పార్టీలో మొదటి నుండి క్రియాశీలకంగా వ్యవహరించిన కుసుమ జగదీశ్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించారు. జగదీశ్ కుమార్తె సుకీర్తి మెడిసిన్ చదవడానికి ప్రయత్నిస్తున్న విషయం గురించి పార్టీ నాయకుల ద్వారా కేసీఆర్ తెలుసుకున్నారు. ఆమె మెడిసిన్ చదవడానికి అవసరమైన ఫీజు చెక్కును శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో సుకీర్తికి అందజేశారు. మంచిగా చదువుకోవాలని, కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సుకీర్తిని ఆశీర్వదించారు.

# కేటీఆర్ ను కేసులతో ఆపలేరు



శేరిలింగంపల్లి, నవతరం: జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ముందు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ ఆందోళన చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ చేస్తున్న కుట్రలపై చిర్రా రవీందర్ యాదవ్ నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై తన అనుచరులతో కలిసి బైటాయించారు. సీఎం రేవంత్ కు వ్యతిరేకంగా చిర్రా రవీందర్ యాదవ్ నినాదాలు చేశారు. సిట్ పేరుతో కేటీఆర్ ను ఇబ్బంది పెట్టేలా సీఎం రేవంత్ కుట్రలు చేస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన రవీందర్ యాదవ్ తో పాటు బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రేవంత్ డ్రామాలను ప్రజలు చూస్తున్నారని, కాంగ్రెస్ కుంభకోణ లపై అలుపెరగని పోరాటం చేస్తామని వెల్లడించారు. తమ నాయకుడు కేటీఆర్ ను కేసులతో ఆపలేరన్నారు. కేటీఆర్ పై పెట్టిన అక్రమ కేసులను ఎదురుకుంటామన్నారు. కడిగిన ముత్యం వాళ్లే కేటీఆర్ బయటకి వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. కేటీఆర్ ను చూసి సీఎం రేవంత్ బయపడుతున్నాడని చెప్పారు. రేవంత్ కుట్రలు తెలంగాణలో సాగనివ్వమని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ పాలన గాలికి వదిలేసిందన్నారు. మూర్ఖత్వంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెడుతున్నారని చెప్పారు. పగ, ప్రతీకారలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. అనాగరిక భాషతో బిఆర్ఎస్ నాయకులను తిట్టడమే సరిపోతోందన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నాడన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశాలు లేవని, మా నాయకులు ప్రచారం చెయ్యకుండా, రాజకీయ విషపు క్రీడ రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్ల కుంభకోణం పై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఎందుకు వెయ్యడం లేదని చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. సిట్ లు కేవలం ప్రతి పక్షాల నాయకుల మీదనేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసి కేసులు పెట్టిన కేటీఆర్ కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని చిర్రా రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## గత, ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులను దగా చేసింది

**● ఉద్యమకారుల సమస్యలపై కవితక్కకు అధ్యయన నివేదిక అందజేత**

**● ఉద్యమకారుల సంక్షేమం కోసం కవితక్క చేస్తున్న పోరాటానికి ఉద్యమకారుల సంపూర్ణ మద్దతు**



హైదరాబాద్, నవతరం: తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, అలాగే ఉద్యమ సమయంలోనూ, ప్రస్తుతం వారు అనుభవిస్తున్న కష్టనష్టాలపై 'తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ కమిటీ' గత పది రోజులుగా విస్తృత అధ్యయనం చేసింది. ఈ అధ్యయనంలో రూపొంది ంచిన సమగ్ర నివేదికను సోమవారం హైదం ాబాద్?లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు, స్టీరింగ్ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యయన కమిటీ సభ్యులు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బండారి శ్రీనివాస్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు నంగావత్ రాజేష్, శీలం వీరేందర్ తదితరులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...
తెలంగాణ ఉద్యమకారులపై ప్రభావం చూపుతున్న సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలను ఈ అధ్యయన నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం పోరాటం చేస్తున్నారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, గతంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చకుండా వారిని దగా చేసిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం కవితక్క చేపట్టే పోరాటానికి రాష్ట్రంలోని ఉద్యమకారులు, ఉద్యమ సంఘాలు సంపూర్ణ సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని పాండురంగారెడ్డి స్పష్టం చేశారు.

# ఓటు హక్కు వజ్రాయుధం

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవతరం : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.
శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, ఆ విలువను ప్రతి ఓటరు తెలుసుకొని తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఓటు హక్కుపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలనను ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.
అధికారులు, యంత్రాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హత గల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా, అలాగే తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో విధిగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు కోసం గతంలో ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ విలువను గుర్తించి అర్హత గల ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓటరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని విజయలక్ష్మి, ఏ ఓ అనంత రామకృష్ణ ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది నవీన్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో దూసుకెళ్తున్న ఎంఎన్ఆర్ వ్యవస్థపకుడు

- మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం.. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాను
- ఎంఎన్ఆర్ వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి

గుమ్మడిదల మున్సిపాలిటీ, నవతరం: ఎంఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి అన్న అంటే నేనున్నానని ఎప్పుడు ఏ సమయంలోనైనా సాయానికి ముందుకు వచి ఆపత్కాలంలో అభాగ్యులకు, పేదలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ సాయం చేస్తూ ఆదుకుంటున్నారు. గురువారం నాడు గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న తుడుం రాజమ్మ భర్త తుడుము నరసయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆ కుటుంబానికి అండగా నిలిచి నేను ఉన్నానని ధైర్యం ఇచ్చి ఓదార్చారు.. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.. ఆయనతోపాటు మాజీ సర్పంచులు ఇందెల సురేందర్ రెడ్డి, మండలి తులసిదాస్ మరియు ఆకుల




ఆంజనేయులు, రామా గౌడ్, తుడుం శీను, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, కర్ణాకర్, సంతోష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హరీష్, అజార్, అశోక్, యాదగిరి మహమ్మద్ నర్సింలు రమేష్, డప్పు శీను, సుధాకర్, సురేష్, సాయి, లింగం తదితర నాయకులు పాల్గొన్నారు.

# గోపాల్‌నగర్‌లో పార్కును కాపాడిన హైడ్రా

**3300 గజాల స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్**








హైదరాబాద్, నవతరం: పార్కులు, రహదారుల కబ్జాలపై హైడ్రా పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గత కొన్ని రోజులుగా ఆక్రమణలు తొలగిస్తూ వస్తున్న హైడ్రా శుక్రవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలోని గోపాల్‌నగర్లో 3300 గజాల పార్కును కాపాడింది. 148 నుంచి 155 వరకూ ఉన్న సర్వే నంబర్లలో 92.21 ఎక?రాల మేర గోపాలగర్ పేరిట లే ఔట్ వేశారు. 1980లో వేసిన ఈ లే ఔట్‌లో 1200లకు పైగా ప్లాట్లున్నాయి. ఇందులో పార్కులకోసం 3 చోట్ల భూమిని అప్పట్లో లే ఔట్ వేసిన వారు కేటాయించారు. ఇప్పటికే 2 చోట్ల దాదాపు ఆక్రమణలకు గురి కాగా.. మూడో పార్కు కూడా కబ్జాలకు గురౌతోందని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి పార్కు స్థలం కబ్జా అవుతున్నట్టు నిర్ధారించింది. హైడ్రా కమిషనర్ ఆదేశాలతో శుక్రవారం పార్కులో వేసిన షెడ్డును తొల?గించింది. పార్కు చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. -గోపాల్‌నగర్‌లో పార్కులను కాపాడాలని సంబంధిత శాఖలకు అనేక సంవత్సరాలు విన్నపాలు చేశాం.. కాని ప్రయోజనం లేకపోయింది. ఇప్పటికే రెండు పార్కులు అన్యాక్రాంతం అయ్యాయి. ఇంత పెద్ద లే ఔట్‌లో పార్కులు లేక?.. ప్రాణ వాయువు అంద?క అవస్థలు పడుతున్నామని మొత్తుకున్నా ఫలితం లేదు.. హైడ్రాకు ఫిర్యాదు చేసిన వెంటనే.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం.. పార్కును కాపాడుతూ ఫెన్సింగ్ వేశారు. లేకుంటే ఈ పార్కు కూడా అన్యాక్రాంతమయ్యేది- అని గోపాల్‌నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. హైడ్రా చర్యలను అభినందించారు.

# స్టీల్ బ్రిడ్జి పనులతో నష్టం ఉండకూడదు

**అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్**





కుత్బుల్లాపూర్, నవతరం: పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే కు క్యాంపు కార్యాలయంలో సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం కారణంగా నష్టపోతున్న బాధితులతో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన సౌకర్యం కలిగేలా బ్రిడ్జ్ నిర్మాణ పనులను చేపడుతూనే స్టీల్ బ్రిడ్జి కారణంగా నష్టం జరుగుతున్న వారికి సాధ్యమైనంత నష్టనివారణ తగ్గేలా సాధ్యా సాధ్యాలను పరిశీలించి అందుకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ జోన్ హెచ్ - సిటి విభాగం చీఫ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్బి ట్రాన్స్మిషన్ డీజీఎం, నిర్మాణ సంస్థ, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్, నవతరం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని శ్రీరామ్ నగర్ లో గల శివ మార్కండేయ ఆలయంలో తెలంగాణ సాయి ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత హాజరై శివ మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, అనంతరం తెలంగాణ సాయి ముఖ్య అతిథులకు శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడే రాజశేఖర్, గాజులరామారం డివిజన్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సారంగి అశోక్, రుద్ర దూలప్ప,బొడ్డు శ్రీనివాస్, కమిటీ సభ్యులు కుల బాంధవులు బస్తీ నాయకులు పాల్గొన్నారు.

# స్టార్ట్ ఎర్లీ - గో స్లోలీ - రీచ్ సేఫ్లీ







విద్యార్థులు, యువత రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో.. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. సైబరాబాద్ పోలీసు కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో జనవరి 13 నుంచి 23 వరకూ "అరైవ్ అలైవ్" కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమాలను వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇతర ప్రాంతాల్లో ప్రజలందరినీ భాగస్వాములుగా చేసుకుంటూ నిర్వహించారు. సాధారణ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొండాపూర్ ఆర్టీఓ ఆఫీసులో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మానవ తప్పిదాల వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయన్నారు. హెల్మెట్, సీట్?బెల్ట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. బాలానగర్?లో హెచ్?ఏఎల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన "అరైవ్ అలైవ్"లో భాగంగా కూకట్ పల్లి డీసీపీ రితీరాజ్, ఐపీఎస్., మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్య చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరాలన్నదే" మా లక్ష్యమన్నారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ముఖ్య ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. కూకట్పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ × రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు మన కోసమే ఉన్నాయని, రోడ్డుపైకి వచ్చాక కుటుంబాన్ని గుర్తు చేసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా కాలేజీలు, ఆటో టాక్సీ డ్రైవర్లకు, ప్రజలకు కూడళ్ల వద్ద ట్రాఫిక్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కూకట్ పల్లి లో ఎన్?ఎస్?ఆర్ గార్డెన్స్ లో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిభందానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అరైవ్ అలైవ్ సమావేశంలో ఏసీపీ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రఅందరిపై ఉందన్నారు. వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు, యువత మహిళల ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సూరారంలోని నార్త్ సిటీ పాఠశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసర చన, రోడ్డు భద్రతపై క్విజ్ పోటీలను నిర్వహించారు. మియాపూర్ లోని విశ్వనాథ్ గార్డెన్ లో మియాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కూకట్ పల్లి ఏసీపీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కూకట్ పల్లి, మాదాపూర్, దుండిగల్, గండిమైసమ్మ చౌరస్తా, కేపీహెచ్?బీ కాలనీలలో బ్లాక్ స్పాట్?లలో క్షేత్రస్థాయి పరిశీలించామన్నారు. కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్? స్పెక్టర్ శ్రీను బాబు మాట్లాడుతూ, "పాదచారులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలన్నారు. కొండాపూర్ ఆర్?టీఓ ఇన్?స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ.. వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు వివిధ కార్యక్రమాలు లో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తానని, 'ఇతరుల శ్రేయస్సును, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని,

రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని, ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు నా వంతు సహకారం అందిస్తానని దృఢసంకల్పంతో ప్రమాణం చేస్తున్నాను'. అని ప్రతిజ్ఞ చేయించారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో పలు పాఠశాలల్లో క్విజ్, రంగోలి, వ్యాసరచన పోటీల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్లు పంపిణీ, ప్రతిజ్ఞలు, బాధితుల గాథల ద్వారా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చే వివిధ కార్యక్రమాలు నిర్వాహించారు. 'అరైవ్ అలైవ్' -- ప్రతీ ప్రయాణం సురక్షితంగా ముగియాలనే సంకల్పంతో సైబరాబాద్ పోలీసులు ప్రజలతో కలిసి రహదారి భద్రతకు నిబద్ధత తో ముందుకు సాగుతున్నారు. హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ ధరించండి, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దు, మొబైల్ వాడకండి, జీబ్రా క్రాసింగ్?పై నే రోడ్డు దాటండి -- ఇవే క్షేమంగా ఇంటికి చేరే మార్గాలు.



